# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా



జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్

**నారాయణఖేడ్, మార్చి19 (సిరి న్యూస్):**

భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థ లో ప్రధాన పాత్రులుగా పోషిస్తున్న పాలసీదారులు ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రస్తావన చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు . బుధవారం నాడు దేశ రాజధాని అయిన ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో ఎల్ఐసి ఆల్ ఇండియా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచిందని భారత దేశంలో 14 మంది లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఎల్ఐసి పాలసీదారులు 30 కోట్ల మంది ఉన్నారని పాలసీదారులపై జిఎస్టి ని వెంటనే తొలగించాలని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థలు ముఖ్యంగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పార్లమెంట్లో ప్రస్తావిస్తానని సురేష్ షెట్కర్, పేర్కొన్నారు. అనంతరం జహీరాబాద్ నారాయణఖేడ్ నుంచి వెళ్లిన ఏజెంట్లతో సురేష్ శెట్కార్ తో మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా ఏజెంట్లు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ లీయాఫీ అధ్యక్షులు విట్టల్ గౌడ్, డివిజనల్ నాయకులు మాధవరావు తోట వెంకటేశం, నాయకులు,అలకరి దుర్గయ్య,కాశీనాథ్, తుకారాం,వెంకటేశం, అశోక్, సంగారెడ్డి, మోహన్ సింగ్,రామచందర్, కృష్ణారావు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

## మండల అభివృద్ధి అధికారి సుధాకర్

**ఝరాసంగం మార్చి 19 సిరి న్యూస్ :**



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్థానిక మండల అభివృద్ధి అధికారి సుధాకర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరుపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్యను పెంచి వారికి పని ప్రదేశాలను చూయించాలన్నారు. ప్రస్తుతం ఎండాకాలం కాబట్టి పని ప్రదేశాల్లో తప్పని సరి కూలీలకు తాగు నీటి సౌకర్యం, నీడ పందిరిలను ఏర్పాటు చేయాలన్నారు.మాస్టర్లలో కూలీలు పనికి హాజరు కాకున్న, హాజరు వంటివి వేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అదే విధంగా నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజు పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో ఎపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# లారీ, బొలోరో వాహనం ఢీ, ఒకరి మృతి

**నారాయణఖేడ్, మార్చి 19 (సిరి న్యూస్):**



నారాయణఖేడ్ మండలం ర్యాలమడుగు శివారులోఘోర రోడ్డు ప్రమా దం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖేడ్ మండలం ర్యాల మడుగు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లాకు చెందిన బొలెరో వాహనాన్ని లారీ ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బొలెరో డ్రైవర్ వాజిద్ సంఘటన స్థలంలోని మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# రావి ఆకుపై సునీత విలియమ్స్ చిత్రం

**నారాయణఖేడ్, మార్చి 19 (సిరి న్యూస్):**



సునీతా విలియమ్స్ అంత ̃రిక్షం నుండి భూమిపైకి వచ్చిన సందర్భంగా .వినూత్నంగా రావి ఆకుపై సునీతా విలియమ్స్ చిత్రాన్ని గీసిన నారాయణఖేడ్ కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్..

# ఆర్థిక ఇబ్బందులతో వలస కూలీ మృతి

**ఝరాసంగం మార్చి 18 సిరి న్యూస్:**

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఉరేసుకొని చనిపోయిన ఘటన ఝరాసంగం మండలంలో చోటుచేసుకుంది.ఇన్చార్జి సంగమేశ్వర్, కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం బీహార్ రాష్ట్రం, మధుచాని జిల్లా సోహాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ కుమార్ సదా (26) ఝరా సంగం మండలంలోని గంగాపూర్ గ్రామానికి కూలీ పని కోసం గత 16న వలస వచ్చారు. 18 న ఉదయం వెళ్లి తిరిగి రాలేదు.. రాత్రి వరకు ఎటు చూసినా దొరకకపోవడంతో ఇరుగుపొరుగు వారిని వాకప్ చేశారు. రాత్రికి ఓ వాటర్ ప్లాంట్లో లో ఉరివేసుకొని చనిపోయిన శవం కనిపించిందని భార్య సకుంతీ దేవి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంగమేశ్వర్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని భర్త చావుకు ఎవరు కారణం కాదని వివరించిందని పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటికే శ్రీ సీతారాములవారి కల్యాణ తలంబ్రాలు

**సంగారెడ్డి,మార్చి 19 ( సిరి న్యూస్ )**



ఏప్రిల్ 6న భద్రాచలంలో జరిగే శ్రీసీతారాముల కళ్యాణ ముత్యాల తలం బ్రాలు ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటికే డెలివరీ చేస్తామని డిఎం ఉపేందర్, లాజిస్టిక్స్ ఏటిఎం ఇసాక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుంచి రూ.151 చెల్లించి బుక్ చేసుకున్నవారికి స్వామివారి కళ్యాణ తలంబ్రాలు హెూమ్ డెలివరీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తలంబ్రాల కోసం ప్రదించవలసిన ఫోన్ నంబర్లు

(1)సంగారెడ్డి డిపో-9154298652

(2) మెదక్ ,నర్సాపూర్ డిపో -9154298642

(3)సిద్దిపేట, దుబ్బాక డిపో-9154298660

(4)నారాయణఖేడ్ డిపో-9154298648

(5) గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో-9154298668

(6)జహీరాబాద్ డిపో-9182021588

(7).ఆర్ఎం ఆఫీస్-9154298674

# పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**కొండాపూర్ మార్చి 19 ( సిరి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో మల్లెపల్లి గ్రామపంచాయతీల ఎస్ ఎస్ సి విద్యార్థులకు టిజేఆర్ఎస్ఏ అధ్యక్షుడు మర్రి ప్రదీప్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్సులు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల హెడ్మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.